


**ఆదాయం-వ్యయం స్పష్టతతో అభివృద్ధి పనులు చేపట్టాలి-డిప్యూటీ కలెక్టర్ చంద్రయ్య**

2




ఆదివారం 29-3-2026 పేజీలు : 13

# ఏప్రిల్ 6న పిప్పిరికి సీఎం రేవంత్ రెడ్డి రాక

- అధికారికంగా పర్యటన ఖరారు -పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వే దిక పిప్పిరిలో ఏప్రిల్ 6న ము ఖ్యమంత్రి భారీ బహిరంగ సభ
- పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తి, -99 రోజుల ప్రజాపాలన ఉత్స వాల్లో భాగంగా భారీ బహిరంగ సభ నిర్వహణ
- ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లపై ఉమ్మడి అదిలాబా ద్ జిల్లా కలెక్టర్లు, రాష్ట్ర ఉన్న త అధికారులతో డిప్యూటీ సీ ఎం భట్టి విక్రమార్క సమీక్ష



ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 28, (ప్రజా జ్యోతి): ఏప్రిల్ అరుణ ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం పిప్పిరి గ్రామానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. ఈ మేరకు అధికారిక పర్యటన ఖరారైం ది.రాష్ట్రంలో పెద్ద ఎత్తున జ రుగుతున్న 99 రోజుల 'ప్రజా పాలన' ఉత్సవాలలో భాగం గా,కాంగ్రెస్ పార్టీ అధికారం లో కి రావడానికి బలమైన పునా ది వేసిన 'పీపుల్స్ మార్చ్' పా దయాత్ర మూడేళ్లు పూర్తి చే సుకున్న సందర్భాన్ని పురస్క రించుకుని ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని బ జార్ హత్నూర్ మండలం పి ప్పిరి గ్రామంలో ఏప్రిల్ 6న ని ర్వహించే ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి భారీ బహిరంగ సభకు అ ధికారులు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేయాలని

మిగతా 10లో...



ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 28, (ప్రజా జ్యోతి):భారతదేశంలో సైబర్ నేరాలు ఎన్నో రకాలుగా ఉన్నాయని వాటిని అధిగమించాలంటే ప్ర జలు ప్రతి ఒక్కరికి సైబర్ నేరా ల పట్ల అవగాహన తప్పని స రిగా ఉండాలని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలి పారు. సైబర్ నేరాల పట్ల అప్ర మత్తతో వ్యవహరించాలని శ నివారం పోలీసు ముఖ్య కా ర్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలను తెలియజేశారు. ప్రస్తుతం ఆన్ లైన్ ఆధారిత బ్యాంకు లావా దేవీలు కొనసాగుతున్న ఆధు నిక

# సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తతో వ్యవహరించాలి

**దేశంలో ఎన్నో రకాల సైబర్ నేరాల పై పోరాడుతున్న పోలీ సు వ్యవస్థ**

**ఈవారం జిల్లాలో 14 సైబర్ క్రైమ్ ఫిర్యాదుల నమోదు**

**సైబర్ క్రైమ్ లో గోల్డెన్ హావర్ ముఖ్యమైనది**

**మోసపోయిన వెంటనే 1930 కి సంప్రదించాలి**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

భారతదేశంలో సైబర్ నేరా లు ఏపీకే ఫైల్స్, జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఈ కామర్స్ ఫ్రాడ్, కస్టమర్ కేర్ ఫ్రాడ్, స్టాక్ మా ర్కెటింగ్ ఫ్రాడ్ అంటూ ఎన్నో రకాలుగా ఉన్నట్లు తెలిపారు. వీటన్నింటి పట్ల ప్రజలు మోస పోయే అవకాశం ఉన్నందున ఒకవేళ ఇలాంటి వాటివి మీ జీవితంలో ఎదురైతే వాటిని నమ్మవద్దని తెలిపారు. ఒకవే ళ ఎలాంటి సందర్భంలోనైనా మోసపోయినట్లయితే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ వెబ్సైట్ లో లేదా 1930 కు సంప్రదించి సహాయం పొందవచ్చుని తెలి పారు. సైబర్ క్రైమ్ జరిగినఘ టనలో గోల్డెన్ హావర్ ముఖ్య మైనదని, మోసపోయిన, గ్ర హించిన వెంటనే గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నేరాలలో ఎక్కువ శాతం

మిగతా 5లో...




## మొబైల్ ఫోన్ పోయిందా

# సిఈఐఆర్‌లో ఫిర్యాదు చేయాలి..

- -105 మొబైల్ ఫోన్లు బాధితు లకు తిరిగి అందజేత-వాటి విలువ దాదాపు 15.8 లక్షలు
- -జిల్లాలో ఒక సంవత్సరంలో 1100 మొబైల్ ఫోన్లు బాధి తులకు తిరిగి అంద జేత
- -పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ తిరిగి పొందిన సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన బాధి తులు -జిల్లా ఎస్పీకి ఎంతగానో కృత జ్ఞతలు, ధన్యవాదాలు

మిగతా 5లో...

# ఆదాయం--వ్యయం స్పష్టతతో అభివృద్ధి పనులు చేపట్టాలి-డిప్యూటీ కలెక్టర్ చంద్రయ్య

**-ప్రజా అవసరాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ రూపకల్పన-మేయర్ ధర్ని మధుకర్**

**- మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం**

**-రూ. 74.76 కోట్ల బడ్జెట్‌కు ఏకగ్రీవ ఆమోదం**



**మంచిర్యాల, 28,మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి మేయర్ ధర్ని మధుకర్ అధ్యక్షత వహించగా, జిల్లా డిప్యూటీ కలెక్టర్ చంద్రయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిప్యూటీ మేయర్ సల్ల రమ్య, కమిషనర్ జి. అన్వేష్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన 60 డివిజన్ల కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఉదయం 11 గంటలకు ప్రవేశపెట్టారు. నగరాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు, వ్యయాలు, ప్రాధాన్యతా అంశాలపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయం రూ. 50.37 కోట్లు కాగా, క్యాపిటల్ ఆదాయం (గ్రాంట్లు, డిపాజిట్లు, అడ్వాన్సులు) రూ. 24.38 కోట్లుగా అంచనా వేశారు. మొత్తం బడ్జెట్ రూ. 74.76 కోట్లుగా ప్రతిపాదించగా, మిగులు బడ్జెట్ రూ. 8.89 కోట్లుగా చూపించారు.బడ్జెట్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన బౌండ్ కాపీలను ఒక రోజు ముందుగానే అందజేసినట్లు మేయర్ తెలిపారు. ప్రతి పేజీలోని అంకెలు, అంశాలను కార్పొరేటర్లకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు కార్పొరేటర్లు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.చర్చలో భాగంగా కాంగ్రెస్ కార్పొరేటర్ సుధా మల్ల హరికృష్ణ మున్సిపల్ కార్మికుల పీఎఫ్ చెల్లింపులను బడ్జెట్‌లో చేర్చాలని కోరారు. గతంలో రూ.14 కోట్ల బడ్జెట్ ఇప్పుడు రూ.78 కోట్లకు పెరగడం అభివృద్ధికి సూచిక అని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నిధుల సాధనలో చేసిన కృషిని అభినందించారు.కాంగ్రెస్ కార్పొరేటర్ సత్యనారాయణ బడ్జెట్ బాగుందని పేర్కొంటూనే కోతులు, కుక్కల సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్పొరేటర్ ప్రవంతి అన్ని డివిజన్ల అభివృద్ధికి బడ్జెట్ ఉపయోగపడుతుందని తెలిపారు. సంపత్ రెడ్డి బడ్జెట్‌వివరాలనుస్పష్టంగావివరించడంఅభినందనీయమన్నారు.బీజేపీ కార్పొరేటర్ బొట్ల అనిత తన డివిజన్‌లో మార్కెట్ ప్రాంతంలో సుందరీకరణ పనుల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రస్తావించగా, మేయర్ బడ్జెట్ అంశాలకే పరిమితంగా మాట్లాడాలని సూచించారు. బందారు సుధాకర్ కొత్త ఇళ్లకు హౌస్ నంబర్లు కేటాయిస్తే ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు.తుమ్మల నరేష్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లకు కూడా బడ్జెట్ స్పష్టంగా అర్థమయ్యేలా ఉందన్నారు. ఫ్రంట్ రజిత నీటి ఎద్దడి ప్రాంతాలకు నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్ సరూప వేసవికాలం దృష్ట్యా బోర్లు ఏర్పాటు చేసి నీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు.డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం దృష్ట్యా బడ్జెట్ రూపొందించామని తెలిపారు. ప్రతి రూపాయి ప్రజల కోసం ఖర్చు చేసి మంచిర్యాలను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని కోరారు. పన్నుల వసూళ్లపై కార్పొరేటర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.డిప్యూటీ కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ ఆదాయం-వ్యయం పై స్పష్టతతో అభివృద్ధి పనులు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వ నిధుల సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రగతి పాలన 99 రోజుల కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు.మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత ఇది తొలి పూర్తి స్థాయి బడ్జెట్ అని తెలిపారు. రూ.74.76 కోట్ల బడ్జెట్‌తో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, రాష్ట్రంలో ముందంజలో నిలిపేందుకు ప్రతి కార్పొరేటర్ కృషి చేయాలని పిలుపునిచ్చారు.బడ్జెట్‌లో ముఖ్యాంశాల ప్రకారం ప్రాపర్టీ ఆదాయం రూ.21.83 కోట్లు, రెవెన్యూ ఆదాయం రూ.6.82 కోట్లు, టౌన్ ప్లానింగ్ నాన్-టాక్సెస్ రూ.12.59 కోట్లు, ఇంజనీరింగ్ విభాగం రూ.3.81 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్సులు రూ.41.30 లక్షలు, క్యాపిటల్ ప్రాజెక్ట్ ఫండ్ రూ.11.80 కోట్లు పొందుపరిచారు. కేంద్ర, రాష్ట్ర గ్రాంట్లు రూ.8.56 కోట్లు అంచనా వేశారు.వ్యయాల పరంగా వేతనాలు రూ.15.91 కోట్లు, పారిశుద్ధ్య నిర్వహణ రూ.7.68 కోట్లు, ఇంజనీరింగ్ నిర్వహణ రూ.8.52 కోట్లు, సాధారణ పరిపాలన రూ.3.69 కోట్లు, పట్టణ ప్రణాళిక వ్యయం రూ.12.59 కోట్లు కేటాయించారు. వార్డు వారీ అభివృద్ధిలో రోడ్లు, కాలువలు, వంతెనలు, నీటి పంపిణీ పనులకు నిధులు కేటాయించారు.చివరగా బడ్జెట్‌ను ఆమోదానికి పెట్టగా ఎక్కువ మంది కార్పొరేటర్లు చేతులెత్తి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అయితే బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్లు చర్చకు తగిన అవకాశం ఇవ్వలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. మేయర్ స్పందిస్తూ అందరికీ మాట్లాడే అవకాశం ఇచ్చినట్లు పేర్కొని సమావేశాన్ని ముగించారు.



# అభివృద్ధి దిశగా కార్పొరేషన్ బడ్జెట్ రూపకల్పన




**మంచిర్యాల(ప్రతినిధి మార్చి28(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి బడ్జెట్ 74కోట్ల75లక్షల14వేల రూపాయల అంచనా వ్యయంతో బడ్జెట్ రూపొందించినట్లు మేయర్ ధర్ని మధుకర్ తెలిపారు.నగరంలోని ప్రతి సమస్యను సమగ్రంగా పరిశీలించి,అన్ని విభాగాలకు ప్రాధాన్యం కల్పిస్తూ ఈ బడ్జెట్‌ను రూపొందించామని ఆయన పేర్కొన్నారు.అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సమతుల్య విధానంతో బడ్జెట్ సిద్ధం చేశామని వివరించారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాస్టర్ ప్లాన్ అమలు దిశగా చర్యలు కొనసాగుతున్నాయని,ఎమ్మెల్యే ప్రేమసాగర్ రావు ఆధ్వర్యంలో నగరం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, తాగునీటి సరఫరా మెరుగుదల,పారిశుద్ధ్య నిర్వహణ,అండర్‌గ్రౌండ్ విద్యుత్ లైన్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రహదారి విస్తరణ వంటి కీలక పనులు మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ పనులకు సుమారు ?73 కోట్ల నిధులు కేటాయించి దశల వారీగా అమలు చేస్తున్నామని తెలిపారు.బడ్జెట్‌లో ముఖ్యంగా పారిశుద్ధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చామని,నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు ఆధునిక పద్ధతులను అమలు చేయనున్నట్లు తెలిపారు.అలాగే సెంట్రల్ లైటింగ్,వీధి దీపాల ఏర్పాటు మరియు మరమ్మత్తులు, పాత రహదారుల పునర్నిర్మాణం,కొత్త రహదారుల నిర్మాణం వంటి అంశాలను కూడా బడ్జెట్‌లో చేర్చినట్లు చెప్పారు.ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా,పార్కుల అభివృద్ధి, గ్రీనరీ పెంపు,పర్యావరణ పరిరక్షణ చర్యలకు కూడా తగిన నిధులు కేటాయించామని తెలిపారు.మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్‌లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని మేయర్ చెప్పారు.అభివృద్ధి విషయంలో అధికార,ప్రతిపక్ష అనే తేడా లేకుండా అందరి సహకారంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపొందించామని,నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.బడ్జెట్ సమావేశంలో ప్రతిపక్ష కార్పొరేటర్లకు మెజారిటీ ఆధారంగా మాట్లాడేందుకు తగిన అవకాశం కల్పించామని,అయినప్పటికీ వారు చేస్తున్న ఆరోపణలు గుప్పించడం భావ్యం కాదని మేయర్ హితవు పలికారు. కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.వాస్తవ పరిస్థితులను పక్కనబెట్టి అనవసర విమర్శలు చేయడం సరైంది కాదని, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం కంటే అందరూ కలిసి పని చేయాలని సూచించారు.ఎమ్మెల్యే ప్రేమసాగర్ రావు నాయకత్వంలో నగర అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని,ఇప్పటికే పలు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని మేయర్ తెలిపారు.డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల,తాగునీటి పైప్‌లైన్ల విస్తరణ,సానిటేషన్ సేవల బలోపేతం, అండర్‌గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ,రోడ్ ఎక్స్‌టెన్షన్ వంటి పనులు అమలు దశలో ఉన్నాయని వివరించారు.ఈపనులు పూర్తయితే మంచిర్యాల నగర రూపురేఖలు మారనున్నాయని పేర్కొన్నారు.ప్రజలు నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గమనిస్తున్నారని,అవాస్తవ ప్రచారాలను నమ్మవద్దని మేయర్ కోరారు.ప్రతిపక్ష కార్పొరేటర్లు కూడా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని,నగరాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దే కార్యక్రమంలో కలిసి పని చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల సహకారంతో మంచిర్యాలను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపే దిశగా మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి పనిచేస్తుందని మేయర్ స్పష్టం చేశారు.

# ఆదిలాబాద్ బార్ అసోసి యే షన్ జనరల్ సెక్రటరీగాశ్రీకాంత్

**అభినందించిన మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 28, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ బార్ అసోసి యే షన్ జనరల్ సెక్రటరీగా ఇటీ వ ల ఎన్నికైన ప్రముఖ న్యాయ వాది కేమశ్రీకాంత్ ని శనివారం మాజీ మంత్రి జోగు రామన్న మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా అభినం దించారు.ఈ సందర్భంగా మా ట్లాడిన జోగు రామన్న, న్యా యవాద వృత్తిలో కేమ శ్రీకాం త్ చూపిస్తున్న నిబద్ధత, సేవా భావం ప్రశంస నీయమని, బా ర్ అసోసియేషన్ అభివృద్ధికి ఆయన మరింత కృషి చేస్తార ని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఏ నుగంటి ప్రకాశ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆసిఫ్ ఖా న్, దాసరి రమేష్, మహేందర్ తదితరులు పాల్గొని తమ అ భినందనలు తెలిపారు.



## విద్యార్థినుల సాధికారతకు ఆత్మరక్షణ శిక్షణ ఒక గొప్ప వేదిక

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 28, (ప్రజా జ్యోతి):** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల ల్లో చదువుతున్న విద్యార్థిను లు ఆపద సమయాల్లో ధైర్యం గా తలపడేలా, వారి రక్షణకు వారే పూనుకునేలా తీర్చిదిద్ద డమే లక్ష్యంగా చేపట్టిన 'ఆత్మ రక్షణ శిక్షణ' కార్యక్రమం విజ యవంతంగా పూర్తికావడం పట్ల శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా హర్షం వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎ దురయ్యే అవాంఛనీయ సం ఘటనలను ఎదుర్కోవడానికి బాలికలకు శారీరక దృఢత్వం తో పాటు మానసిక ధైర్యం అ త్యవసరమని పేర్కొన్నారు. జి ల్లా వ్యాప్తంగా ఉన్న 130కి పై గా జిల్లా పరిషత్, కేజీ బీవీ, మోడల్, ఆశ్రమ పాఠశాలల్లో సుమారు మూడు నెలల పా టు ఈ శిక్షణను సమర్థ వం తంగా నిర్వహించామని ఆయ న తెలిపారు. ముఖ్యంగాకేంద్ర ప్రభుత్వ పి.ఎం. శ్రీ పథకం కిం ద ఎంపికైన 24 పాఠశాలల్లో అత్యధికంగా 72 సెషన్ల పా టు, ఇతర ఉన్నత పాఠశాల ల్లో 33 సెషన్ల పాటు నిపుణు లైన శిక్షకుల ద్వారా మెళకువ లను నేర్పించినట్లు వివరించా రు. విద్యార్థినులు కేవలం పు స్తక జ్ఞానానికే పరిమితం కా కుండా, 'ధైర్యే సాహసే లక్ష్మి' అన్న నినాదంతో ఆత్మవిశ్వా సాన్ని పెంపొందించుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ శి క్షణ ద్వారా బాలికలు ఆకస్మిక దాడుల నుండి తమను తా ము కాపాడుకోవడమే కాకుం డా, పరిసరాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండే అవగాహ నను పొందారని ఆయన అ న్నారు. విద్యార్థినుల నుంచి వచ్చిన విశేష స్పందనను చూ స్తుంటే, భవిష్యత్తులో వారు ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొ నే శక్తిని సాధించారని నమ్మ కం కలుగుతోందని, బాలికల సాధికారతకు ఇలాంటి కార్యక్ర మాలు నిరంతరం దోహదప డతాయని కలెక్టర్ ఈ ప్రకటన లో స్పష్టం చేశారు.

## డాక్టర్ పై దాడి చేసిన సంఘటనలో నిర్మల్ బంద్

**నిందితులను కఠినంగా శిక్షించాలి**

**ఎమ్మెల్యే బి జె ఎల్ పి నేత మహేశ్వర్ రెడ్డి**

**హిందువులపై పెరుగుతున్న దాడులను ఖండించిన బిజెపి శ్రేణులు**

**ఖానాపూర్ మార్చి 28 (ప్రజా జ్యోతి ):** జిల్లా కేంద్రంలో గత రెండు రోజుల క్రితం ప్రైవేట్ నర్సింగ్ హోమ్ చిన్నపిల్లల డాక్టర్ సంతోష్ రాజు పై జరిగిన దాడికి నిరసనగా నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిలుపుమేరకు శనివారం బందు స్వచ్ఛందంగా ఆయా వ్యాపార సంస్థలు మూసి ఉంచి సహకరించారు దీంతో బందు పూర్తిగా విజయవంతం అయ్యింది



అయితే అక్కడక్కడ చిదురు మదురు ఘటనలు జరగడంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితులను చక్కదిద్దారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు హిందువులపై దాడులు పెరిగిపోతున్నాయని చిన్న పెద్ద భేదం లేకుండా స్థాయిలను మరచి డాక్టర్లపై దాడి చేయడం సిగ్గుచేటని దాడి చేసిన వ్యక్తులపై కఠినంగా కేసులు వేసి శిక్షించాలని నిర్మల్ పోలీసులను డిమాండ్ చేశారు పరిస్థితులు చేయి దాటకముందు తిరిగి ఇలాంటి పరిస్థితులు పురాణావృతం కాకుండా ఉండాలంటే దోషలకు కచ్చితంగా శిక్ష పడాల్సిందేనని అన్నారు శనివారం నిర్మల్ పట్టణంలో జరిగిన బందులో స్థానిక బిజెపి బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్లతో పాటు వ్యాపార సంస్థలు ఇతరులు స్వచ్ఛందంగా సహకరించి దాడిని తీవ్రంగా ఖండించారు.

# మొబైల్ ఫోన్ పోయిందా సిఈఐఆర్‌లో ఫిర్యాదు చేయాలి..

**-105 మొబైల్ ఫోన్లు బాధితు లకు తిరిగి అందజేత-వాటి విలువ దాదాపు 15.8 లక్షలు**

**-జిల్లాలో ఒక సంవత్సరంలో 1100 మొబైల్ ఫోన్లు బాధి తులకు తిరిగి అంద జేత**

**-మొబైల్ ఫోన్ లు తిరిగి రాబ ట్టడం కోసం ప్రత్యేక బృందం**

**-30 రోజుల వ్యవధిలో 105 మొబైల్ ఫోన్లు తిరిగి సంపా దించిన బృందం**

**-పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ తిరిగి పొందిన సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన బాధి తులు**

**-జిల్లా ఎస్పీకి ఎంతగానో కృత జ్ఞతలు, ధన్యవాదాలు**

**-రైతు బజార్, బస్టాండ్, రైల్వే స్టేషన్, రిమ్స్ ప్రదేశాలలో జా గ్రత్తలు పాటించాలి**

**-సెల్ఫోన్ దొంగల పై కేసులు న మోదు చేయాలని ఆదేశాలు-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 28, (ప్రజా జ్యోతి):** మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని ఈ అధునాతన సమాజంలో మనకు అత్యంత విలువైనది, తక్కువ సమ యంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్ లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబం ధించిన అప్లికేషన్ లు ఉంటా యి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్ పోగొట్టు కోవ డం, దొంగ లించబడటం జరు గుతుంది. పోగొట్టుకున్న వాటి ని పొందాలంటే, బాధితులు వెంటనేహ్ట్రజూం://షుషు.ఎవఅతీ. స్త్రశీజ.అఅ అనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తె లిపారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా రి కవరీ బృందాన్ని ఏర్పాటు చే శారని, ఇలా జిల్లా ఎస్పీ ఆదే శాలతో వీరు గత 30 రోజుల వ్యవధిలో దాదాపు వివిధ రా ష్ట్రాల నుండి, జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్న టు వంటి, దొంగ లించబడిన టు వంటి 105 మొబైల్ ఫోన్ ల ను తిరిగి రాబట్టారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీక రిం చిన మొదటి రోజు నుండి ఇ ప్పటివరకు ఒక సంవత్సర కాలంలో 1100 మొబైల్ ఫో న్ లను తిరిగి రాబట్టారు. ఇ లా ఇంత మొత్తంలో రాబట్ట డం జిల్లా చరిత్రలోనే ప్రథ మం, మొబైల్ ఫోన్లను పోగొ ట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీద వారు,ఎంతగానో కష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ ను తిరిగి వారికి అందజేయాలని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపిఎస్ ఈ బృం దాన్ని ఏర్పాటు చేశారు. ము ఖ్యంగా మొబైల్ ఫోన్ దొంగ తనాలు జరిగే ప్రాంతాలు రై తు బజార్, రిమ్స్, రైల్వే స్టేష న్, బస్టాండ్, ఇళ్లలో దొంగత నాలు, బంధువులకు ఫోన్ చేస్తానంటూ ఫోన్ తస్కరిం చడం లాంటివి జరుగుతు న్నా యని, వాటి వల్ల అప్రమ త్తంగా ఉండాలని, జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మొ బైల్ ఫోన్ లను తిరిగి ఇచ్చే క్ర మంలో శనివారం స్థానిక పోలీ స్ హెడ్ క్వార్టర్స్ సమావేశం మందిరంలో ఆదిలాబాద్ జి ల్లాలో మొబైల్ ఫోన్లను పోగొ ట్టుకున్న, చోరీకి గురైనటువం టి బాధితులకు 105 మొబైల్ ఫోన్లు (దాదాపు 15.8 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతా ల నుండి తెప్పించి బాధితు ల కు తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి అం దుకున్న బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ, జిల్లా ఎస్పీకి ప్ర త్యేక ధన్యవాదాలు, కృతజ్ఞ తలు తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ప్రతి నెల రోజుల లో పోగొట్టు కున్నటువంటి మొబైల్ ఫోన్ల ను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుంద ని హామీ ఇచ్చారు.బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే దగ్గర్లో ఉన్న సంబం ధిత పోలీస్ స్టేషన్ ను సంప్ర దించాలని తెలిపారు. మొబై ల్ ఫోన్ దుకాణాల యజమా నులు, రిపేరింగ్ దుకాణాల యజమానులు, మొబైల్ ఫో ను కొనే ముందు మొబైల్ ఫో న్ యజమాని అనుమతి స రైన పత్రాలు తీసుకోవాలి, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎ డల వారిపై చట్టప్రకారం చర్య లు తీసుకో బడతాయని హె చ్చరించారు. ముఖ్యంగా రాబ ట్టిన మొబైల్ ఫోన్లు ఉత్తర భా రతదేశంలో ఉండటం వాటిని ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో తిరిగి రాబట్టడం జరిగిందని తెలిపారు. మొబైల్ దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక బృం దం ఏర్పాటు చేయడం జరి గిందని. దొంగలించిన పడిన మొబైల్ ఫోన్ల కేసులు నమో దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పె క్టర్ నాగరాజు, ప్రత్యేక బృం దం సభ్యులు ఆర్ ఎస్ఐ పి గోపి కృష్ణ, ఎం ఎరి యాస్, మజీద్, త్రిశూల్, అన్వేష్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.




## గంగాపూర్ గ్రామపంచాయతి లో సిసి రోడ్డు ప్రారంభోత్సవం



**కెరమెరి మార్చి 28:ప్రజా జ్యోతి:** కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని గంగాపూర్ గ్రామపంచాయతీలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గారి మరియు మాజీ డిసిసి అధ్యక్షుడువిశ్వప్రసాద్ గారి కృషితో నిధులు 4 లక్షల సిసి రోడ్ ఈరోజు గంగాపూర్ లోని హనుమాన్ కాలనీలో గంగాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వెంకటేశం చారి ఉపసర్పంచ్ ఎల్ ఇస్తారి 9వ వార్డు సభ్యులు ఇగురపు వెంకటి గారు కలిసి ప్రారంభించారు సర్పంచ్ మాట్లాడుతూ ఒకటో వార్డ్ ప్రజలు చాలా సంవత్సరాల నుండి రోడ్డు లేక చాలా ఇబ్బందులు పడ్డారు సర్పంచ్ వెంకటేశం చారి గారి గెలిచాక ప్రజల మాట నిలబెట్టుకున్నారు కొన్ని నెలల్లోనే రోడ్డు మంజూరు చేసి ఈరోజు పనులు ప్రారంభించారు సర్పంచ్ కు వారి గ్రామస్తులు వార్డు సభ్యులు మహిళలు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గుర్లే, రాంచందర్ ,అనిశెట్టి సుద్దయ్య మాల్యాల రాజేష్ మదన్, కిషన్, లేండుగురే బక్కయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తతో వ్యవహరించాలి

**దేశంలో ఎన్నో రకాల సైబర్ నేరాల పై పోరాడుతున్న పోలీ సు వ్యవస్థ**

**ఈవారం జిల్లాలో 14 సైబర్ క్రైమ్ ఫిర్యాదుల నమోదు**

**సైబర్ క్రైమ్ లో గోల్డెన్ హావర్ ముఖ్యమైనది**

**మోసపోయిన వెంటనే 1930 కి సంప్రదించాలి**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 28, (ప్రజా జ్యోతి):** భారతదేశంలో సైబర్ నేరాలు ఎన్నో రకాలుగా ఉన్నాయని వాటిని



అధిగమించాలంటే ప్ర జలు ప్రతి ఒక్కరికి సైబర్ నేరా ల పట్ల అవగాహన తప్పని స రిగా ఉండాలని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలి పారు. సైబర్ నేరాల పట్ల అప్ర మత్తతో వ్యవహరించాలని శ నివారం పోలీసు ముఖ్య కా ర్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలను తెలియజేశారు. ప్రస్తుతం ఆన్ లైన్ ఆధారిత బ్యాంకు లావాదేవీలు కొనసాగుతున్న ఆధు నిక భారతదేశంలో సైబర్ నేరా లు ఏపీకే ఫైల్స్, జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఈ కామర్స్ ఫ్రాడ్, కస్టమర్ కేర్ ఫ్రాడ్, స్టాక్ మా ర్కెటింగ్ ఫ్రాడ్ అంటూ ఎన్నో రకాలుగా ఉన్నట్లు తెలిపారు. వీటన్నింటి పట్ల ప్రజలు మోస పోయే అవకాశం ఉన్నందున ఒకవేళ ఇలాంటి వాటివి మీ జీవితంలో ఎదురైతే వాటిని నమ్మవద్దని తెలిపారు. ఒకవే ళ ఎలాంటి సందర్భంలోనైనా మోసపోయినట్లయితే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ వెబ్సైట్ లో లేదా 1930 కు సంప్రదించి సహాయం పొందవచ్చుని తెలి పారు. సైబర్ క్రైమ్ జరిగినఘ టనలో గోల్డెన్ హావర్ ముఖ్య మైనదని, మోసపోయిన, గ్ర హించిన వెంటనే గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నేరాలలో ఎక్కువ శాతం డ బ్బులు తిరిగి వచ్చే అవకాశా లు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా నిరుద్యోగ యువ తీ యువకులను బురిడీ కొ ట్టించే సైబర్ని రకాలు వర్క్ ఫ్రం హోం అంటూ మోసం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని,వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆన్ లై న్ ఆధారిత సోషల్ మీడియా లో ఈ కామర్స్ పేరుతో దుస్తు లు నగలు వివిధ అంశాలలో ఎక్కువ శాతం ప్రజలకు, కొను గోలు చేసిన వారికి నిరాశే ఎ దురవుతుందని వాటి వల్ల అ ప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో లోన్ ఆప్ ద్వారా లోన్ తీసు కునే వారికి సైబర్ క్రైమ్ నేర గాళ్లు మోసం చేసే ప్ర యత్నా లు జరుగుతున్నాయని ఉన్న డబ్బులు సైతం తస్కరించుకు పోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జి ల్లాలో ఎదురైన పలు సంఘట నల పై వివరణ అందజేశారు.ఇన్ స్టా గ్రామ్ లో 500 కే లా ప్టాప్ అంటూ మిగిలిన డబ్బు లు ఇంటికి వచ్చిన తర్వాత ఇవ్వాలి అంటూ నకిలీ బిళ్లు చూపిస్తూ బాధితుని వద్ద నుండి 2000 రూపాయలను సైబర్ నేరగాళ్లు మోసం చేశా రు. ఇన్స్టాగ్రామ్ లో విలువైన బహుమతులు అందజేస్తామ ని ఆదిలాబాద్ వన్ టౌన్ పో లీస్ స్టేషన్ పరిధిలోని బాధి తుని వద్ద నుండి విడుదల వారీగా 60 వేల రూపాయ లను సైబర్ నేరగాళ్లు తస్క రించారు. తిరిగి వారికి ఎలాం టి బహుమతులు అందజేయ లేదు. తెలియని అప్లికేషన్లను ఫోన్లో ఇన్స్టాల్ చేసుకోవడం వల్ల వారి ఫోన్ డేటా సైబర్ నే రగాళ్ల చేతిలోకి వెళ్లి తిరిగి బె దిరించే అవకాశాలు, సంద ర్భాలు ఎదురయ్యాయి అని తెలిపారు.

# బాసరలో వేదా భారతి పీఠం ఆధ్వర్యంలో గోమాతకు హారతి

**బాసర మార్చ్ 28 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా బాసర పుణ్యక్షేత్రంలోని వేద భారతి పీఠం ఆధ్వర్యంలో ప్రతి శనివారం సాయంత్రం గోహారతి నిర్వహిస్తున్నారు ముందుగా గణపతి పూజ రుద్రాభిషేకం గోపూజ నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో భక్తులు బాసర గ్రామ ప్రజలకు పాల్గొన్నారు.



# మాట్లాడే అవకాశం ఇవ్వకుండా మా గొంతు నొక్కారు-బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్లు

**- అందరికీ అవకాశం ఇచ్చాము, పక్షపాతం లేదు- మేయర్ ధర్ని మధుకర్**

**- బడ్జెట్ సమావేశం అనంతరం ప్రతిపక్షాల బైఠాయింపు, తీవ్ర నిరసన**

**మంచిర్యాల, 28,మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 2026--27 బడ్జెట్ సమావేశం ప్రశాంతంగా ప్రారంభమైనప్పటికీ, అనంతరం ప్రతిపక్ష కార్పొరేటర్ల నిరసనలతో కొంచెంసేపు ఉద్రిక్తంగా మారింది. బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆరోపిస్తూ బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్లు సమావేశ మందిరంలోనే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తమ ఆవేదనను విలేకరులకు వివరించారు.బడ్జెట్ను ఆమోదించి సమావేశం ముగిసిన వెంటనే బీజేపీ ఫ్లోర్ లీడర్ ముఖేష్ గౌడ్, కార్పొరేటర్లు బొట్ల అనిత, నాగరాజు, అలాగే బీఆర్ఎస్ కార్పొరేటర్లు గుమ్మడి శ్రీనివాస్, పెట్టం స్వరూప, సత్తార్ లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన తమలాంటి కార్పొరేటర్లకు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లకు కూడా సమానంగా అవకాశాలు కల్పించాల్సి ఉండగా, కొందరికి మాత్రమే అవకాశం ఇచ్చి బడ్జెట్ను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ప్రకటించడం సరికాదని అభిప్రాయపడ్డారు. మున్సిపల్ చట్టం ప్రకారం ప్రతి కార్పొరేటర్కు హక్కులు ఉన్నాయని, తమ గొంతును నొక్కడం ఎంతవరకు సమంజసమని మేయర్ను ప్రశ్నించారు. అందరి ఆమోదం లేకుండా బడ్జెట్ ఎలా ఆమోదం పొందుతుందని



సందేహం వ్యక్తం చేశారు.ఈ అంశంపై మేయర్ ధర్ని మధుకర్ స్పందించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత ఇది తొలి బడ్జెట్ సమావేశమని తెలిపారు. బడ్జెట్పై చర్చించేందుకు అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాలకు చెందిన కార్పొరేటర్లకు కూడా అవకాశం కల్పించామని, ఇందులో ఎలాంటి పక్షపాతం లేదని స్పష్టం చేశారు. ఎవరి గొంతు నొక్కడానికి కాదని, అందరూ కలిసి నగరాభివృద్ధి కోసం పని చేయాలని కోరారు.ప్రతిపక్షాల నిరసనలతో సమావేశం అనంతరం కొంతసేపు ఉద్రిక్తత నెలకొన్నప్పటికీ, చివరకు పరిస్థితి సద్దుమణిగింది. ఈ ఘటనతో కార్పొరేషన్లో రాజకీయ వేడి మరింత పెరిగినట్లు కనిపిస్తోంది.

# గుర్తింపు సంఘం ప్రతినిధులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలకు త్వరలో పరిష్కారం

**- జీఎం మునిగంటి శ్రీనివాస్ -శ్రీరాంపూర్ ఏరియా స్ట్రక్చర్ కమిటీ సమావేశం**

**మంచిర్యాల, 28,మార్చి (ప్రజా జ్యోతి):** ఉద్యోగుల సంక్షేమం, సౌకర్యాల మెరుగుదలకు గుర్తింపు సంఘం ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. శుక్రవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆయన అధ్యక్షతన గుర్తింపు సంఘం ప్రతినిధులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశం జరిగింది.ఏరియా పరిధిలోని వివిధ గనుల్లో ఉద్యోగుల సౌకర్యాల కోసం చేపట్టాల్సిన చర్యలను గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రతినిధులు జీఎం దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఎస్ఆర్పీ ఓసీ, సీహెచ్పీ, ఎస్ఆర్పీ-1తో పాటు ఐకే-1ఏ, ఐకే ఓసీలలో ఉద్యోగుల కోసం నూతన గదులు, రెస్ట్ హాల్స్ నిర్మాణం చేపట్టాలని, పాత భవనాలకు మరమ్మత్తులు చేయాలని కోరారు.అలాగే ఎస్ఆర్పీ ఓసీ, సీహెచ్పీలలో నూతన ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాటు, ఎస్ఆర్పీ-1లో ఆర్ఓ ప్లాంట్కు నీటి సరఫరా కోసం కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్లో ఖాళీగా ఉన్న సర్వే జనరల్ మజ్దూర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఎస్ఆర్పీ-1లో రెండేళ్లుగా పెండింగ్లో ఉన్న ప్రమోషన్లు తక్షణమే అమలు చేయాలని కోరారు.ఎండాకాలం దృష్ట్యా సెక్యూరిటీ సిబ్బంది, సర్ఫేస్ ఉద్యోగులకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని సూచించారు.ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్



మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్మికులు నాణ్యమైన ఉత్పత్తి ద్వారా సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, ఎస్.ఓ టూ జీఎం ఎన్. సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ రమణారావు, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డీజీఎం (సివిల్) కే. ఆనంద్ కుమార్, సీనియర్ పీఓ ప్రశాంత్, వివిధ గనుల ఏజెంట్లు, విభాగాధిపతులు, అధికారులు, గుర్తింపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# డాక్టర్ పై దాడి కేసులో నలుగురు అరెస్ట్ ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల

**ఖానాపూర్ మార్చి 28 (ప్రజా జ్యోతి ):** నిర్మల పట్టణంలోని ఎస్వీఆర్ చిల్డ్రన్స్ హాస్పిటల్ లో విధుల్లో ఉన్న డాక్టర్ తో పాటు సిబ్బందిపై భౌతిక దాడికి పాల్పడిన నిందు తులలు అరెస్టు చేసినట్లు ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల తెలిపారు ఇన్సూరెన్స్ క్లెయిమ్ విషయంలో హాస్పిటల్ బిల్ కన్నా ఎక్కువ చూపించాలని నిందితులు ఒత్తడి చేసి దాడి చేసిన సంఘటనను సీసీ ఫుటేజ్ ఆధారంగా పట్టణ పోలీసులు ఛేదించి నిందితులపై కేసు



అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు కేసులో శ్రమించి పట్టుకున్న నిర్మల్ ఏఎస్పీ సాయికిరణ్ బైంసా రూరల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ నిర్మల్ రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ నిర్మల్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య రూరల్ ఎస్సై లింబాద్రి నర్సాపూర్ ఎస్సై గణేష్ సోన్ ఎస్ ఐ గోపీలను ఎస్పీ

నమోదు చేసి నట్లు నిందితుల్లో మొహమ్మద్ సల్మాన్ హుస్సేన్ మహమ్మద్ షౌకత్ షాబాద్ అలీ ఆజాద్ హుస్సేన్ లను గుర్తించి అభినందించారు చట్టాన్ని చేతిలో తీసుకొని నేరాలకు పాల్పడితే సహించేది లేదని ఎస్పీ హెచ్చరించారు.

## చలో ఢిల్లీ.. మార్చి 30న విశ్రాంత బొగ్గు కార్మికుల ధర్నా

**- సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం పిలుపు**



**మంచిర్యాల, మార్చి 28 (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా విశ్రాంత బొగ్గు కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్చి 30న ఢిల్లీలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. బొగ్గు పరిశ్రమల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన కార్మికులు పెన్షన్ పెంపు సహా పలు డిమాండ్ల సాధన కోసం ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నారు.సంఘం అధ్యక్షులు కాదర్ల ప్రకాష్ మాట్లాడుతూ, 1998 నుంచి పెన్షన్ అమలు జరుగుతున్నప్పటికీ గత దాదాపు 20 ఏళ్లుగా ఎలాంటి పెరుగుదల లేకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే కనీస పెన్షన్‌ను 15 వేలకు లకు పెంచాలని, డీఏతో కలిపి 50 శాతం పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో నెలకు 500 నుంచి 1000 వరకు మాత్రమే పెన్షన్ పొందుతున్నవారు దాదాపు 10 వేల మంది ఉన్నారన్నారు. అలాగే సీపీఆర్ఎంఎస్ (సిపిఆర్ ఎం ఎస్ ) పరిమితిని 8 లక్షల నుంచి 25 లక్షలకు పెంచాలని కోరారు.ప్రధాన కార్యదర్శి సీహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూ, ఢిల్లీలో జరిగే ధర్నాకు సంఘీభావంగా హనుమకొండలో కూడా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. విశ్రాంత సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి నలబాల దామోదర్, ఎస్కే హసన్ తదితరులు కూడా మద్దతు ప్రకటిస్తూ, విశ్రాంత కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

## జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 28: ప్రజా జ్యోతి :** జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి సమగ్ర చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జి, అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో పంచాయతీరాజ్, విద్యాశాఖ, గ్రంథాలయ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రంథాలయాలకు వచ్చే పాఠకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా త్రాగునీరు, కుర్చీలు, టేబుళ్లు, టాయిలెట్లు, ఫ్యాన్లు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని చల్లని త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు.గ్రంథాలయాల్లో చరిత్ర, సాధారణ విజ్ఞానం, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు, అలాగే ఎంప్లాయిమెంట్ న్యూస్, కురుక్షేత్ర, యోజన, కస్టమర్ అవాజ్, పునాది వంటి తెలుగు, ఇంగ్లీష్ మాసపత్రికలు అందుబాటులో ఉండాలని చెప్పారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు తగిన మెటీరియల్‌ను సమకూర్చాలని పేర్కొన్నారు.గ్రంథాలయాల అభివృద్ధికి పంచాయతీలు, మున్సిపల్ శాఖలు గ్రంథాలయ సెస్సులను క్రమంగా చెల్లించాలని సూచించారు. ఈ సందర్భంగా 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్రణాళికను ఆమోదించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఏ. సరిత, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, లైబ్రేరియన్లు సదానందం, ప్రవీణ్ తదితరులు, విద్యా శాఖ మరియు మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ బడ్జెట్ రూ. 2574.89 లక్షలు




**లక్షెట్టిపేట, మార్చి 28(ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం బడ్జెట్ రూ. 25 కోట్ల 74 లక్షల 89 వేలుగా శనివారం జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) చంద్రయ్య, చైర్ పర్సన్ దొంత అంజలి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ఆమోదం తెలిపారు. మున్సిపల్ మొత్తం రెవెన్యూ ఆదాయం రూ. 3 కోట్ల 42 లక్షల 63 వేలు కాగా, వీటిలో సిబ్బంది జీతాల కోసం రూ. కోటి 70 లక్షలు, పారిశుద్ధ్య నిర్వహణ రూ. 51 లక్షల 98 వేలు, కరెంటు చార్జీలు రూ. 6 లక్షలు, రుణాల చెల్లింపులు రూ. 20 లక్షలు, గ్రీన్ బడ్జెట్ రూ. 33లక్షల 60 వేలు, ఇంజినీరింగ్ నిర్వహణ రూ. 17 లక్షలు, పరిపాలన రూ. 42.55 లక్షలు, టౌన్ ప్లానింగ్ రూ. 1 లక్ష 50 వేలు, డిపాజిట్స్, అడ్వాన్స్ లు రూ.9 లక్షలు గా ఆమోదించారు. కాగా, రూ. 21 కోట్ల 42 లక్షల 26 వేలను పలు రకాల గ్రాంట్ ఆదాయంగా అంచనా వేశారు. మొత్తం రూ. 25 కోట్ల 80 లక్షల 84 వేలు గా మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ కు ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) చంద్రయ్య మాట్లాడుతూ ఈ అంచనా బడ్జెట్ ను సభ్యులు సక్రమంగా అర్థం చేసుకోవాలని, అదే విధంగా ప్రతి కౌన్సిలర్ తమ వార్డ్ లలో ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా మున్సిపాలిటీ ఆదాయంను పెంచే మార్గాలను పాటించాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి - నర్సయ్య మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. బడ్జెట్ ను ప్రణాళిక ప్రకారం వ్యయ, రాబడి లను దృష్టిలో పెట్టుకుని కౌన్సిల్ ముందుకు వెళ్ళుతుందని తెలిపారు. ఈ బడ్జెట్ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ మోతుకూరి రాజేశ్వరి-వెంకటస్వామి గౌడ్,మున్సిపల్ కమీషనర్ విజయ్ కుమార్, మేనేజర్ రాజశేఖర్, కౌన్సిలర్లు సిద్దార్థ, పెట్టెం తిరుపతి,శనిగారపు చిన్నయ్య, తోట సువర్ణ, రాజేంద్ర ప్రసాద్, రాందేని జమున, రాజ లింగయ్య, పెండెం పద్మ - రాజు, సూరం చంద్రమౌళి, పర్వీన్ సుల్తాన, బిరుదుల సత్యనారాయణ, మైలారపు సుధాకర్, గోప సుజాత -రమేష్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరాముడు, హనుమంతుని ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఉండాలి

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**



**మంచిర్యాల, 28,మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా ప్రజలపై ఆ శ్రీరాముడు, హనుమంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆకాంక్షించారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని హైటెక్ సిటీ ప్రాంతంలో ఉన్న తమ నివాసంలో కుటుంబ సమేతంగా హనుమాన్ మన్యు సూక్త హోమంను నిర్వహించారు. వేద పండితులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ హోమంలో పెద్ద సంఖ్యలో హనుమాన్ దీక్ష స్వాములు, భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. హోమం అనంతరం హనుమాన్ దీక్ష స్వాములకు అన్నప్రసాదం వితరణ చేశారు.ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండాలని, భక్తి మార్గంలో ప్రజలు ముందుకు సాగాలని, శ్రీరాముడు, హనుమంతుని కృప అందరిపై ఉండాలని కోరుకున్నారు.

## సిపిఐ పార్టీలో మహిళల చేరిక



**మంచిర్యాల, 28,మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ)లో మహిళలు చేరారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంచిర్యాల పట్టణానికి చెందిన పలువురు మహిళలు సిపిఐలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సమితి సభ్యులు దేవి పోచన్న ఆధ్వర్యం వహించగా, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ఖలీందర్ అలీ ఖాన్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాస్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన మహిళల్లో మాసు రజిని, భోగే మధు, భట్టి రజిత, కొత్తపల్లి లక్ష్మి, కోటమ్మ, మల్లుల పోశమ్మ ఉన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సిపిఐ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, మహిళలు పార్టీలో చేరడం ద్వారా ఉద్యమాలకు మరింత బలం చేకూరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మారపల్లి రవి, యోసేప్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యానికి టీకాలు కీలకం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 28 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని సవాతి, దాబా గ్రామపంచాయతీలలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సవాతి సర్పంచ్ సోయం చంపబాయి భీంరావ్, దాబా సర్పంచ్ కోట్నాక జంగు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణకు గాలి కుంటు నివారణ టీకాలు ఎంతో కీలకమని, రైతులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, లాలజి పాల్గొని పశువులకు టీకాలు వేశారు.ఈ కార్యక్రమంతో పశువుల ఆరోగ్యం మెరుగుపడి, రైతులకు ఆర్థిక నష్టం తగ్గుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చేతి పంపు మరమ్మత్తుల తో తాగునీటి సమస్యకు చెక్



**కెరమెరి, మార్చి 28:ప్రజా జ్యోతి :**
కేరమేరి మండలంలోని గోండుగూడ గ్రామపంచాయతీలో చెడిపోయిన చేతి పంపును సర్పంచ్ ఆత్రం అన్నిగా చౌరవతో మరమ్మత్తులు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారు. ప్రభుత్వం చేపట్టిన “99 రోజులు” కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి.దీర్ఘకాలంగా పనిచేయని చేతి పంపు కారణంగా స్థానికులు ఇబ్బందులు పడుతుండగా, గ్రామపంచాయతీ వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టింది. పనులు పూర్తవడంతో గ్రామస్తులకు ఊరటనిచ్చింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వార్డులో సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.సర్పంచ్ ఆత్రం అన్నిగా మాట్లాడుతూ... ప్రజల నమ్మకానికి తగిన విధంగా పనిచేస్తామని, గ్రామంలో ఏ సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించేలా వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పారు. అభివృద్ధి పనుల్లో రాజకీయాలకు తావులేకుండా అందరికీ సమానంగా సేవలు అందిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవికి విద్యుత్ శాఖ పూర్తి సన్నద్ధం

**-నిరంతర సరఫరాకు ముందస్తు చర్యలు**

**-లోడ్ పెరుగుదలకు తగిన ఏర్పాట్లు పూర్తి**

**-అంతరాయాల నివారణకు ఇంటర్‌లింకింగ్ వ్యవస్థ**

**-ఆధునిక సేవలతో వినియోగదారులకు**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 28 ప్రజా జ్యోతి:**
వేసవి కాలంలో వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు పూర్తి సన్నద్ధంగా ఉన్నామని కుమురంభీమ్ ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే తెలిపారు. గతేడాది నుంచే ముందస్తు చర్యలు చేపట్టి, లోడ్ పెరిగే ప్రాంతాల్లో నూతన పరికరాలు ఏర్పాటు చేసి, సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచినట్లు చెప్పారు.అంతరాయాల నివారణ కోసం ఇంటర్‌లింకింగ్ వ్యవస్థను అమలు చేసి, ఎక్కడైనా సమస్య తలెత్తినా ప్రత్యామ్నాయంగా మరో కేంద్రం నుంచి సరఫరా అందించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. వినియోగదారుల సౌకర్యార్థం వాట్సాప్ చాట్‌బాట్, విద్యుత్ ప్రజావాణి, 1912 టోల్‌ఫ్రీ వంటి ఆధునిక సేవలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

# లోక్ అదాలత్‌లో 32 ఎక్సైజ్ కేసుల పరిష్కారం

**-రూ. 1.95 లక్షల జరిమానా వసూలు**

**-ఇచ్చోడ ఎక్సైజ్ సిఐ జుల్ఫేకర్ అహ్మద్**

**ఇచ్చోడ, మార్చి 28,( ప్రజా జ్యోతి):**
శనివారం నిర్వహించిన జాతీ య లోక్ అదాలత్‌లో భాగం గా ఇచ్చోడ ఎక్సైజ్ స్టేషన్ పరి ధిలోని 32 కేసులు పరిష్కరిం చినట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జూల్ఫీకర్ అహ్మద్ తెలిపారు, ఈ కేసులకు సంబంధించి మొత్తం 39 మంది వ్యక్తులు కోర్టు ఎదుట హాజరయ్యారు. నింది తులకు విధించిన జరిమానా ద్వారా మొత్తం రూ. 1,95,00 0 ప్రభుత్వ ఖాతాకు జమ అ యినట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జూల్ఫీకర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ మాట్లాడుతూ ఎక్సైజ్ నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. పెండింగ్ కేసుల భారాన్ని త గ్గించేందుకు లోక్ అదాలత్ వంటి అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలనికోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య సేవలు వినియోగించుకోవాలి

**-మేయర్ ధరణి మధుకర్**



**మంచిర్యాల, 28,మార్చి (ప్రజా జ్యోతి):**
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 99 రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రత్యేక వైద్య శిబిరంను నిర్వహించారు. జిల్లాలోని వివిధ స్పెషలిస్ట్ వైద్యులచే ఈ శిబిరంలో ప్రజలకు వైద్య సేవలు అందించారు.ఈ శిబిరాన్ని మేయర్ ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గోపాలరావు, ఖలీద్, హరికృష్ణతో పాటు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ వేదవ్యాస్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ వెంకటేష్ మరియు ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రజాప్రతినిధులు చురుకుగా వ్యవహరించాలని, వైద్య సేవల అందించడంలో సమయపాలన పాటించాలని ఆదేశించారు. అలాగే ఆయుష్మాన్ ఆరోగ్య ఉపకేంద్రాల్లో సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండి టీకాలు, మాతా–శిశు సంరక్షణ, అత్యవసర వ్యాక్సినేషన్ వంటి సేవలు సమర్థంగా అందించాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత మాట్లాడుతూ, ఈ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంటల్, గైనకాలజీ, పీడియాట్రిక్, కంటి, ఆర్థోపెడిక్ తదితర స్పెషలిస్ట్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా 72 రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నా మని చెప్పారు. డయాబెటిస్, బీపీ, క్యాన్సర్ వంటి అసంక్రమణ వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్సలు అందిస్తున్నామని, అలాగే సంక్రమణ మరియు కీటకజనిత వ్యాధులను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.అదనంగా, 14 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందిస్తున్నామని, క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా పరీక్షలు, ఎక్స్‌రేలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆర్బీఎస్కే బృందాల ద్వారా ఇప్పటివరకు 12 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ఆరోగ్య సిబ్బంది, ఆయుష్ వైద్యులు, ఆశా కార్యకర్తలు,స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఏసీబీ ద్వారా దర్యాప్తు వ్యాఖ్యలు కార్మిక వర్గంలో తీవ్ర అసంతృప్తిని రేకెత్తించాయి

**-తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు**

**-కార్మికుల సమస్యలపై గనులు, డిపార్ట్మెంట్ల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన**




**మంచిర్యాల, 28,మార్చి (ప్రజా జ్యోతి):**
సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డుల నిర్వహణ, మారుపేర్ల సమస్యలు, బకాయిల అంశాలపై శాసనమండలిలో జరిగిన చర్చల నేపథ్యంలో కార్మిక వర్గంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. బీఆర్ఎస్ ఎల్పీ నేత ఎమ్మెల్సీ మధుసూదన్ చారి లేవనెత్తిన ప్రశ్నలకు స్పందించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, 2014--2024 మధ్య కారుణ్య నియామకాల ద్వారా 13,191 మందికి ఉద్యోగాలు కల్పించామని, మెడికల్ బోర్డులలో అవకతవకలపై ఏసీబీ ద్వారా దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. ఈ వ్యాఖ్యలు కార్మికుల మనోభావాలను దెబ్బతీశాయని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు తెలిపారు.ఎన్నికల సమయంలో నెలకు మూడు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని, 100 శాతం మెడికల్ అన్‌ఫిట్ అమలు చేస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు వాటిని అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ టీబీజీకేఎస్ కేంద్ర నాయకత్వం సింగరేణి వ్యాప్తంగా పిలుపుమేరకు శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్ల వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మేనేజర్లకు వినతిపత్రాలు సమర్పించారు.కార్మికులు ప్రధానంగా గత సంవత్సరం నుంచి మెడికల్ బోర్డుల కోసం ఎదురు చూస్తున్న 2,000 మందికి పైగా కార్మికులకు న్యాయం చేయాలని, జూలై--నవంబర్ నెలల్లో అర్హత ఉన్నప్పటికీ అన్‌ఫిట్ చేయని కార్మికులకు తిరిగి మెడికల్ బోర్డులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే మెడికల్ ఫిట్ అయిన 300 మందికి పైగా డిపెండెంట్లకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని, విజిలెన్స్, మారుపేర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ-3 గనిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఫిట్ సెక్రటరీ తీగల వెంకటరెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు గడ్డం రమణారెడ్డి, ఏరియా సెక్రటరీలు సాదుల భాస్కర్, ఉత్తేజి రెడ్డి పాల్గొన్నారు. ఎస్ఆర్పీ-1 గనిలో బండి రమేష్, కురుమ వికాస్, తిరుపతి రావు, సముద్రాల అన్వేష్ పాల్గొన్నారు.అలాగే ఆర్కే-5 గనిలో పొగాకు రమేష్, దుర్గ రవికుమార్, గోవిందుల రమేష్, సురేందర్ రెడ్డి, ఆర్కే-7 గనిలో పానుగంటి సత్తయ్య, రాజు నాయక్, బిరుదు శ్రీనివాస్, ఆర్కే న్యూటెక్ గనిలో ఎండి లాల, జైపాల్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, దేవేందర్ పాల్గొన్నారు. ఐకే-1ఏ గనిలో అన్వేష్ రెడ్డి, గడ్డం మల్లయ్య, గొర్ల సంతోష్, రామారావు పాల్గొన్నారు.

# రసాభసాగా కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం





**మంచిర్యాలరూరల్ మార్చి28(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో నేడు నిర్వహించిన బడ్జెట్ సమావేశం ఉద్రిక్త వాతావరణంలో జరిగింది.బడ్జెట్‌పై పలువురు ప్రతిపక్ష కార్పొరేటర్లు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మేయర్ వ్యవహార శైలిని విమర్శించారు.ప్రతిపక్ష బిఆర్ఎస్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ బడ్జెట్ అంకెలను లక్షల్లో ముద్రణ జరిపి కోట్లలో అకౌంట్స్ మేనేజర్ అనిత బడ్జెట్‌ను చదివించడం సభ్యులకు ఇబ్బందిగా మారిందని తెలిపారు.గుమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతున్న సమయంలో అధికార పార్టీ కాంగ్రెస్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ కల్పించుకొని బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యమని పేర్కొన్నారు.మెజారిటీ సభ్యులు చేతులు లేపి బడ్జెట్‌కు తమ ఆమోదం తెలిపినట్లు తెలిపారు.బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో ప్రతిపక్ష కార్పొరేటర్ అబ్దుల్ సత్తార్ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరగా, సభ్యులందరికీ అవకాశం ఇస్తామని మేయర్ తెలిపారని కానీ బీఆర్ఎస్,బీజేపీ ప్రతిపక్ష కార్పొరేటర్లకు ఒక్కొక్కరికి మాత్రమే అవకాశం కల్పించడం సమంజసం కాదని ప్రతిపక్షాలు విమర్శించాయి.తైబజార్ ద్వారా అధిక కార్పొరేషన్ కు ఆదాయం సమాకురే అంశాన్ని బడ్జెట్‌లో పొందుపరచకపోవడంతో సుమారు రూ.40 లక్షల ఆదాయం కోల్పోయినట్లు ప్రతిపక్షాలు ఆరోపించాయి.అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలకు సంబంధించిన జిరాక్స్ ఖర్చుల కోసం రూ.12 లక్షల 50 వేల రూపాయలు కేటాయించడంతో నిధులు దుర్వినియోగం అవుతాయని ఈనిధులు వ్యాపారస్తులకు లాభం చేకూరుస్తాయని, రూ.7లక్షలతో జిరాక్స్ యంత్రం కొనుగోలు చేస్తే సరిపోతుందని,ఈవిధంగా భారీ మొత్తాన్ని కేటాయించడం ప్రజానిధుల దుర్వినియోగానికి దారితీస్తుందని తీవ్ర విమర్శలు చేశారు.బీజేపీ కార్పొరేటర్ ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్షాల గొంతు నొక్కే విధంగా మేయర్ ప్రవర్తించారని ఆరోపించారు.తెలంగాణ మున్సిపల్ చట్టం--2019 ప్రకారం ప్రతి కార్పొరేటర్‌కు మాట్లాడే హక్కు ఉందని, కౌన్సిల్ సమావేశంలో సమస్యలు,సూచనలు తెలిపే అవకాశం ఉండాలని మున్సిపల్ -2019 చట్టంలో పొందుపరిచారని మేయర్ మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించారని పేర్కొన్నారు.

ప్రతిపక్ష పార్టీల కార్పొరేటర్లలో పార్టీలో ఒక కార్పొరేటర్ కు మాత్రమే అవకాశం కల్పించడం వల్ల పలు డివిజన్ల సమస్యలు వెలుగులోకి రాలేవాని విమర్శించారు.కార్పొరేషన్ పరిధిలో కోతుల సమస్య,వీధి కుక్కల సమస్య, మంచినీటి కొరత,వీధిదీపాల సమస్య,డంపింగ్ యార్డు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రతిపక్షాలు పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్యలను చెప్పేందుకు కార్పొరేటర్లను తమను ఎన్నుకున్నప్పటికీ ఆఅవకాశాన్ని మేయర్ కల్పించలేదని తెలిపారు.అధికారం శాశ్వతం కాదని, ప్రజా సమస్యలపై చర్చకు అవకాశం ఇవ్వాలని సూచించారు.కార్పొరేటర్ బొట్ల అనిత మాట్లాడుత సందర్భంలో మేయర్ బడ్జెట్ విషయాలు మాత్రమే మాట్లాడాలని ఇతర విషయాలతో సమయం వృధా చేయకూడదని తెలుపుడం మహిళా కార్పొరేటర్లను అవమానించడమే అని అయన అన్నారు. రాముని చెరువు అభివృద్ధికి సంబంధించి బిఆర్ఎస్ హయాంలో రూ.3 కోట్ల 50 లక్షలు మంజూరయ్యాయని కోటి అరవై లక్షల రూపాయలతో స్టోన్స్ పించింగ్ ఇతరత్రా పనులు రాముని చెరువులో అభివృద్ధి జరిగిందని,పనులు జరుగుతున్న కాంట్రాక్టర్లకు ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదని ఆరోపించారు. మిగతా పనులకు సంబంధించి రెండు కోట్ల రూపాయలతో రాముని చెరువులో అభివృద్ధికార్యక్రమాలుజరుగుతున్నాయనివివరించారు.అంతేకాకు ండా పట్టణ ప్రగతి పథకం కింద 70 లక్షలు,నస్పూర్ మున్సిపాలిటీకి 65 లక్షలు ప్రతినెల బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు అందించేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ నిధులు సమకూర్దం లేదని దాదాపుగా 38 కోట్ల రూపాయల బకాయి ఉన్నాయని నిధుల్లో మూడు నెలలకు సంబంధించిన నిధులు మాత్రమే మంజూరు అయ్యాయని తెలిపారు.కార్పొరేషన్ కి పట్టణ ప్రగతి పథకం కింద 37 కోట్ల రూపాయల నిధులు బకాయిలు ఉన్నప్పటికీ వాటి కోసం మేయర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.ప్రతిపక్ష కార్పొరేటర్లు మాట్లాడుతూ నేడు జరిగిన బడ్జెట్ సమావేశం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ చరిత్రలో చీకటి రోజుగా నిలిచిందని పేర్కొన్నారు.ప్రతిపక్షాలకు సమావేశంలో మాట్లాడే అవకాశం ఇవ్వకుండా బడ్జెట్ ఆమోదించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు.

# చేవెళ్ల అంబేద్కర్ అభయ హస్తం ఎక్కడ

**రెండున్నర సంవత్సరాలు**

**కా వస్తున్న పట్టించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం**

**ప్రజల పాలన కాదు దోపిడీ పాలన**

**మాదిగ హక్కుల పరిరక్షణ స మితి తెలంగాణ రాష్ట్ర వర్కిం గ్ ప్రెసిడెంట్ సుంకే ప్రభాకర్ మాదిగ**




**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 28, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక ప్రింట్ మీడియా ప్రెస్ క్ల బ్ లో ఆదిలాబాద్ జిల్లా మా దిగ హక్కుల పరిరక్షణ సమి తి జిల్లా అధ్యక్షుడు పెదేల్లి మహేందర్ మాదిగ ఆధ్వర్యం లో పత్రికా సమావేశం నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాదిగ హ క్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకే ప్ర భాకర్ మాదిగ హాజరై ఈ సం దర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల ఉన్నతికి 10 లక్షల రూపాయ ల దళిత బంధు ఇస్తే చేవెళ్ల ఎ స్సీ డిక్లరేషన్ ద్వారా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు అంబే ద్కర్ అభయహస్తం పేరిట ఇ స్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభు త్వం హామీలకు తప్ప అమ లుకు నోచుకోలేదని, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ సుంకే ప్రభాకర్ మాదిగ ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చే యని పక్షంలో మన్నెం వీరుడు కొమరం భీం సాక్షిగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ ఆదేశానుసారం తదు పరి ఉద్యమ కార్యచరణ ప్రక టించడం జరుగుతుందని అ న్నారు. ఈ కార్యక్రమంలో అది లాబాద్ జిల్లా మాదిగ హక్కు ల పరిరక్షణ సమితి అధ్యక్షు లు పెదేల్లి మహేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి కల్లపల్లి రా జు, యమల్ల వార్ సురేష్, మ ల్యాల ఆనంద్, రొడ్డ రవికు మార్, కల్లేపల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎదుగుతున్న తరుణంలో మృత్యు ఒడికి

**-అశ్రు నయనాలతో అక్కెపెల్లి లక్ష్మణ్‌కు అంతిమ వీడ్కోలు - అంతక్రియల్లో పాల్గొని పాడే మోసిన ఆడే గజేందర్**

**-లక్ష్మణ్ మృతి పార్టీకి తీరని లోటు -బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**



**ఇచ్చోడ, మార్చి 28, (ప్రజా జ్యోతి):** డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆక్కె పెల్లి లక్ష్మణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో, ఆ యన అంతక్రియలు విషాద వాతావరణంలో జరిగాయి. ఎదుగుతున్న తరుణం లో ల క్ష్మణ్ మృత్యు ఒడికి చేరారు. ఇటీవలే జిల్లా కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శి గా చోటు ద క్కిన అక్కెపల్లి లక్ష్మణ్ అకస్మా త్తుగా రోడ్డు ప్రమాదంలో మృ తి చెందిన విషయాన్ని గ్రామ స్తులు జీర్ణించుకోలేక పోతు న్నారు. జిల్లా ప్రధాన కార్యద ర్శిగా నియమించడం పట్ల గ్రా మస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఇటీవలే గ్రామంలో పెద్ద ఎత్తు న కార్యక్రమాన్ని ఏర్పాటు చే సి ఆయనను పూలమాలలతో ఘనంగా సన్మానించి సత్క రించారు. ఈ అనుమాన స త్కారాలు మరిచిపోక ముందే ఆయన మృతి వార్త వినడం తో గ్రామస్తులు ఒక్కసారిగా ది గ్భ్రాంతికి లోనయ్యారు. శనివారం ఆయన స్వగృహం అయినా తలమద్రి గ్రామంలో ఘనంగా అంతిమయాత్ర నిర్వహించారు. లక్ష్మణ్ మృతికి పలువురు కాంగ్రెస్ పార్టీ పెద్దలు తీవ్ర దిగ్భంధిని వ్యక్తం చేస్తూ అంత్యక్రియలకు హాజరై అశ్రునయనాల మధ్య ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ అంతక్రియల్లో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్‌పాల్గొని, పార్థివ దేహానికి పు ష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ లక్ష్మణ్ మర ణం పార్టీకి తీరని లోటని పే ర్కొన్నారు. ప్రజలతో మమేక మై పనిచేసిన నాయకుడిగా ఆయన సేవలను గుర్తు



చేసు కున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూ తి తెలియజేస్తూ, ఈ కష్ట స మయంలో పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్త లు పెద్ద సంఖ్యలో పాల్గొని, ల క్ష్మణ్ కి చివరి వీడ్కోలు పలి కారు.

# ఏప్రిల్ 6న పిప్పిరి కి సీఎం రేవంత్ రెడ్డి రాక

- అధికారికంగా పర్యటన ఖరారు -పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వే దిక పిప్పిరిలో ఏప్రిల్ 6న ము ఖ్యమంత్రి భారీ బహిరంగ సభ
- పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తి, -99 రోజుల ప్రజాపాలన ఉత్స వాల్లో భాగంగా భారీ బహిరంగ సభ నిర్వహణ
- ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లపై ఉమ్మడి అదిలాబా ద్ జిల్లా కలెక్టర్లు, రాష్ట్ర ఉన్న త అధికారులతో డిప్యూటీ సీ ఎం భట్టి విక్రమార్క సమీక్ష
- పీపుల్స్ మార్చ్ పాదయాత్ర లో ఇచ్చిన హామీల అమలు చేసే పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని అ ధికారులకు దిశ, నిర్దేశం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 28, (ప్రజా జ్యోతి):** ఏప్రిల్ అరుణ ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం పిప్పిరి గ్రామానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. ఈ మేరకు అధికారిక పర్యటన ఖరారైంది.రాష్ట్రంలో పెద్ద ఎత్తున జ రుగుతున్న 99 రోజుల 'ప్రజా పాలన' ఉత్సవాలలో భాగం గా,కాంగ్రెస్ పార్టీ అధికారం లో కి రావడానికి బలమైన పునా ది వేసిన 'పీపుల్స్ మార్చ్' పా దయాత్ర మూడేళ్లు పూర్తి చే సుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని బ జార్ హత్నూర్ మండలం పి ప్పిరి గ్రామంలో ఏప్రిల్ 6న ని ర్వహించే ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి భారీ బహిరంగ సభకు అ ధికారులు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. శనివారం అసెం బ్లీ కమిటీ హాల్‌లో రాష్ట్ర ఉన్న త అధికారులు, ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా కలెక్టర్లతో మం త్రి జూపల్లి కృష్ణారావుతో కలి సి ఉప ముఖ్యమంత్రి భట్టి వి క్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించి, అధికారులకు ది శ, నిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా డిప్యూటీ సీఎం మాట్లా డుతూ మూడేళ్ల క్రితం తాను చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పా దయాత్ర పిప్పిరి గ్రామం నుం చే ప్రారంభమైందని గుర్తు చే శారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాట ఇస్తే, అధికారంలోకి వ చ్చిన తర్వాత దానిని తప్ప కుండా నెరవేరుస్తుందన్నారు. అందుకే ఈ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా, పాదయాత్ర సమయంలో కొన్ని వర్గాల ప్ర జలకు ఇచ్చిన హామీల అమ లు పత్రాలను అందజేస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 6న ఉ దయం 11 గంటలకు ముఖ్య మంత్రి బాసరకు చేరుకుని ప్ర త్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం అక్కడ జరిగే కా ర్యక్రమంలో పాల్గొని, మధ్యా హ్నం 2 గంటలకు పిప్పిరి గ్రా మానికి చేరుకుని బహిరంగ స భలో ప్రసంగిస్తారని ఆయన వి వరించారు. " రాష్ట్రంలో '99 రోజుల ప్రజాపాలన ఉత్సవా లు' ఘనంగా జరుగుతున్నా యి. ఇందులో భాగంగానే గ్రా మసభల నిర్వహణతో పాటు, ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను పిప్పిరిలో ఏర్పాటు చే యాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. "అని తెలిపారు.గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూము లను, గత బిఆర్ఎస్ ప్రభు త్వం 'ధరణి' పోర్టల్ ద్వారా ప్రొహిబిషన్ (నిషేధిత) జాబి తాలో చేర్చిందని, దీనివల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందు లను 'పీపుల్స్ మార్చ్' పాద యాత్ర సందర్భంగా తన దృష్టి కి తీసుకువచ్చారని ఆయన గుర్తుచేశారు. ఆనాడు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాటి సీఎల్పీ నేతగా తాను కలిసి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులను వేధిస్తున్న ధర ణిని రద్దు చేసి, పారదర్శక మై న వ్యవస్థను తెస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆ మా ట ప్రకారమే అధికారంలోకి రా గానే 'భూభారతి' చట్టాన్ని తీ సుకువచ్చామని చెప్పారు. గ త ప్రభుత్వం అసైన్డ్ భూముల ను 'పార్ట్-బి'లో పెట్టి రైతులకు హక్కులు లేకుండా చేసిందని, కానీ తమ ప్రభుత్వం చట్టబ ద్ధంగా వారి హక్కులను కాపా డుతుందని స్పష్టం చేస్తూ, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు సూ చించారు. 2004లో జలయ జ్ఞం కార్యక్రమంలో భాగంగా ఆడ వద్ద కొమరం భీమ్ ప్రాజె క్టు పనులు ప్రారంభమైనప్ప టికీ, గత పది ఏళ్లుగా కాలువ ల నిర్మాణం పూర్తి కాకపోవ డంతో సాగునీరు అందక రైతు లు ఇబ్బందులు పడుతున్నార ని గుర్తు చేశారు. ఈ నేపథ్యం లో కుడి మరియు ఎడమ కా లువలను వెంటనే పూర్తి చే యడానికి తగిన చర్యలు తీ సుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే చిక్ మా ను, పులి మడుగు, కుప్టీ, త్రివే ణి సంగమం ప్రాజెక్టులకు సం బంధించిన ప్రస్తుత స్థితిగతు లపై వివరాలు ఆరా తీశారు.గిరిజనుల అభ్యున్నతి కోసం 'ఇందిరా సౌర గిరి జల వికా సం' పథకం ద్వారా సాగును ప్రోత్సహించాలని సూచించా రు. గిరిజన మహిళలు స్వ యం ఉపాధిలో రాణించేలా వారికి వడ్డీ లేని రుణాలు అం దిస్తూ తగిన ప్రణాళికలు రూ పొందించాలని ఆదేశించారు.గతంలో పాదయాత్ర సంద ర్భంగా కేస్లాపూర్ లోని నాగో బా దేవాలయాన్ని సందర్శించి నప్పుడు, మెస్రం వంశీయులు తమ సమస్యలను వివరించి ఆలయ అభివృద్ధిని కోరిన వి షయాన్ని ఈ సందర్భంగా ప్ర స్తావించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆలయ అభివృద్ధి కోసం నిధులు కేటా యించామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షే త్రస్థాయిలోకి తీసుకెళ్లి, అర్హు లైన లబ్ధిదారులందరికీ అందే లా చూడాల్సిన బాధ్యత అధి కారులపైనే ఉందని స్పష్టం చేశారు. అదే విధంగా, ఈ ఏ డాది జూన్ 2 నుండి ప్రారం భించబోయే నూతన పథకాల గురించి ప్రజలకు వివరించా లని సూచించారు. ప్రతి ని యోజకవర్గానికి 3,500 ఇంది రమ్మ ఇళ్లను మంజూరు చేశా మని, అయితే పాదయాత్రలో చాలామంది పేదలు ఇళ్ల కో సం విన్నవించుకున్నారని గు ర్తు చేశారు. ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల్లో మంజూరు చేసిన ఇళ్ల సంఖ్య కంటే ఎక్కువ దర ఖాస్తులు వచ్చినా వాటిని స్వీ కరించాలని, అర్హులందరికీ ఇ ళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సి ద్ధంగా ఉందని ప్రకటించారు.మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారులు రాజ్య సభ సభ్యులు వేం నరేందర్ రె డ్డి, ప్రభుత్వ సలహాదారులు, శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రజా పాల న 99 రోజుల ఉత్సవాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి రావడానికి ఆనాటి సీఎల్పీ నేత ప్రస్తుత ఉప ము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క పి ప్పిరి గ్రామం నుంచి చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సంద ర్భంగా ఈనెల 6న నిర్వహిం చే ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హా జరవుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి హాజరవుతున్న బహిరంగ సభకు అన్ని శాఖల అధికారులు సమన్వయం చే సుకొని అన్ని ఏర్పాట్లు చేయా లని కోరారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చి న హామీలను నెరవేర్చడానికి కలెక్టర్లు తగిన చర్యలు తీసు కోవాలని సూచించారు. చట్ట బద్ధంగా ఉన్న వాటిని పరిష్క రించాలని, సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న అ ర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ముఖ్యమంత్రి చేతుల మీ దుగా వారికి మంజూరు పత్రా లను అందించే విధంగా చూ డాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, వెడమ బొజ్జు, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సం దీప్ కుమార్ సుల్తానియా, ప్లా నింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ గౌరవ ఉప్పల్, ఎడ్యుకేషన్ సెక్రెటరీ యోగితారాణా, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆసి ఫాబాద్ కొమరం భీం జిల్లా కలెక్టర్ హరిత, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిప్యూటీ సీఎం సెక్రెటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొ న్నారు.

## ఆర్టీసీ సమస్యలపై మంత్రి పొ న్నం ప్రభాకర్ నిర్వహించిన

### మావేశంలో పాల్గొన్న బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, మార్చి 28, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ హా లులో శనివారం రాష్ట్ర రవా ణా శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ ఆర్టీసీ సమస్యలపై నిర్వ హించిన సమావేశానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లా డుతూ బోథ్ మండల కేంద్రం లో ఆర్టీసీ డిపో ఏర్పాటు చే యాలని, అదేవిధంగా బోథ్ నియోజకవర్గంలోని అన్ని గిరి జన గ్రామాలకు ఆర్టీసీ సేవలు కనెక్టివిటీ చేయాలని, కోరారు ఇచ్చొడ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణి కుల సౌకర్యార్థం సీసీ రోడ్లు, మరుగుదొడ్లు, రెస్ట్ రూంలు, త్రాగు, మంచి నీటి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. నియోజక వర్గంలో మేజర్ రిమోట్, కనెక్టి విటీ గ్రామాల్లో బస్ షెల్టర్లు ఏ ర్పాటు చేయాలని కోరారు.



## కాప్రి గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థిని అదృశ్యం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 28 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మండలంలోని కాప్రి గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థిని దుర్వ శైలజ (20) అదృశ్యమయ్యారని స్థానిక పోలీసులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఆమె మార్చి 27 తేది తెల్లవారుజామున ఇంటి నుండి బయటకు వెళ్లిన తర్వాత కనిపించలేదని చెప్పారు.పోలీసుల ప్రకారం, శైలజ 5.5 అడుగుల ఎత్తు కలిగిన, చామనచాయ రంగు గల వ్యక్తి. అదృశ్య సమయంలో ఆమె తెలుపు టాప్ మరియు గోధుమ ప్యాంట్ ధరించిందని పేర్కొన్నారు.తండ్రి ఫిర్యాదు మేరకు సీఐ బాలాజీ కేసు నమోదు చేసి, అదృశ్యమైన బాలికను వెతకడానికి తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.పోలీసులు స్థానికులను ఈ విషయం గురించి అప్రమత్తంగా ఉండమని, ఏదైనా సమాచారం ఉన్నప్పుడు అతి త్వరగా పోలీసులను సంప్రదించాలని కోరారు.



## స్వాంగి గ్రామంలో క్రికెట్ కిట్ అందజేత

### సర్పంచ్ కార్వెత విమలబాయి నేతృత్వం

**కెరమెరి మార్చి 28,ప్రజా జ్యోతి:** కెరమెరి మండల కేంద్రంలోని స్వాంగి గ్రామపంచాయతి గ్రామంలో క్రికెట్ కిట్ గ్రామ సర్పంచ్ కె, విమలబాయి ఉప సర్పంచ్ ఆర్,హీరు ఆధ్వర్యంలో అందజేశారు ఈ కార్యక్రమంలో పిల్లలు గ్రామస్తులు వినేష్,చిన్ను మహేష్ శంకర్,పవన్ తిరుపతి రాజ్ కుమార్, నాయన్, మోహన్ బాబు, కృష్ణ చరణ్ జ్ఞాను నితిన్ తదితరులు పాల్గొన్నారు సర్పంచ్, మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని యువతను క్రీడాలపై మరింత ప్రోత్సహించేందుకు కృషి చేస్తామనితెలిపారు.



## మరిపెడ ట్రాక్టర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా ముదిరెడ్డి పవన్ రెడ్డి
- ఉపాధ్యక్షులుగా కోడి పాపయ్య, ఎడెల్లి సుధాకర్
- ప్రధాన కార్యదర్శిగా కోడి సర్వేశ్



**మరిపెడ,మార్చి28(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ గ్రామ ట్రాక్టర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ నూతన అధ్యక్షుడిగా ముదిరెడ్డి పవన్ రెడ్డి,గౌరవ అధ్యక్షులుగా గంధసిరి కృష్ణమూర్తి,కుడితి నరసింహ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కోడి పాపయ్య,ఎడెల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా కోడి సర్వేశ్, కోశాధికారిగా సుంకరి బిక్షం,కార్యవర్గ సభ్యులుగా కోడి మల్సూర్ యాదవ్,కోడి కొమరమల్లు, నక్క మల్లేశ్,అలువాల వెంకన్న,కోడి అశోక్, బయ్య జగదీష్,యాకూబ్ పాషా,లెంకల లెనిన్, మేకల విష్ణు,బొడ్డు వెంకన్న,భాషిపంగు రంజిత్,భాషిపంగు స్వామి, భాషిపంగు సందీప్,పల్లోల్ల మహేందర్,భాషిపంగు కన్నయ్యగారి సైదులు, భాషిపంగు సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పవన్ రెడ్డి మాట్లాడుతూ.. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని,ట్రాక్టర్ యజమానుల సమస్యల పరిష్కారం కోసం తమవంతుగా కృషి చేస్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నూతన అధ్యక్షుడు పవన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

-సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మి సోమన్న



**ప్రజాజ్యోతి, పెద్దవంగర మర్చి 28:**
పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పక వేయించాలని సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మి సోమన్న, పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. శనివారం గట్లకుంట గ్రామంలో ఉచిత గాలికుంటు నివారణ టీకాల వేసి మాట్లాడారు. రైతులకు ఆర్థికంగా నష్టం చేసే వ్యాధులలో ముఖ్యమైన వ్యాధి గాలికుంటు వ్యాధి అన్నారు. ఈ వ్యాధి వస్తే చూడి పశువులకు అబార్షన్ అయ్యే అవకాశం ఉందని, పాడి పశువులు అధిక జ్వరంతో బాధపడుతూ, ఎద్దులు దుక్కి దున్నే సామర్థ్యాన్ని కోల్పోతాయన్నారు. ఈ వ్యాధి నివారణ టీకాలతో పశువులు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ అస్సాన్, గోపాలమిత్ర సూపర్వైజర్ అనిల్ రావు, బండి శేఖర్ ,వెంకన్న, రైతులు కుమార్, మహేష్ తదితరు పాల్గొన్నారు.

# కుంజ రాము వ్యక్తి కాదు - ఒక తరానికి దిశానిర్దేశం

### తోటి పివిటిజి సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడప రఘు



**కొత్తగూడ, 28 మార్చి ప్రజాజ్యోతి :**
ఆదివాసి లిబరేషన్ టైగర్స్ వ్యవస్థాపకుడు కుంజ రాము 22వ వర్ధంతి సందర్భంగా మోకాళ్లపల్లి గ్రామంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి తోటి పివిటిజి సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడప రఘు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు తుడుందెబ్బ అధికార ప్రతినిధి సోయం సాంబయ్య టీచర్, తుడుందెబ్బ జాతీయ కార్యదర్శి సోయం రాజేందర్ పాల్గొని కుంజ రాము విప్లవ సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమం ఆయన కుమారుడు కుంజ సూర్యం సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన కొడప రఘు, ఆదివాసి స్వయం పాలన కోసం కుంజ రాము చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన సతీమణి ధనసరి అనసూర్య (సీతక్క) నేడు ఎమ్మెల్యేగా, క్యాబినెట్ మంత్రిగా కొనసాగుతూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఇది ఆదివాసి సమాజానికి గర్వకారణమని అన్నారు. కామ్రేడ్ ఓంకార్ ప్రభావంతో, పాలడుగు కృష్ణ మార్గదర్శకత్వంలో కుంజ రాము ఆదివాసి హక్కుల కోసం పోరాటం ప్రారంభించి, తరువాత విప్లవ పంథాను ఎంచుకుని వివిధ గిరిజన సంఘాలను ఏకీకృతం చేసిన నాయకుడిగా నిలిచారని వివరించారు. సాధారణ జీవితం నుండి రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగి, విద్య ద్వారా తనను తాను తీర్చిదిద్దుకున్న ఆయన జీవితం ప్రతి ఆదివాసి యువతకు ఆదర్శమని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, సీతక్క ఆదివాసి ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆమె భద్రాచలం పర్యటనలో ఉండటం వల్ల కార్యక్రమానికి హాజరు కాలేకపోయినప్పటికీ, కుమారుడు సూర్యం సమస్యలను వినిపించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు సోయం జగదీశ్వర్, ఆత్రం కుమారస్వామి, మాదన్నపేట గ్రామ ప్రధాన కార్యదర్శి కొడప రవి, సిపిఐ (ఎం. ఎల్) న్యూడెమోక్రసీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఆత్రం వెంకటస్వామి, యువజన సంఘం కో-కన్వీనర్ ఆత్రం ప్రశాంత్, గీసుకొండ కాంగ్రెస్ యువ నాయకుడు కొడప దిలీప్, సీనియర్ నాయకుడు కొడప మహేశ్, యువజన సంఘం సభ్యులు సోయం రవి, షెడ్మాకి సాయిరాం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డ్రైవర్లకు కంటి చూపు స్పష్టంగా ఉండాలి సీ.ఐ గణేష్




**దంతాలపల్లి, మార్చి 28(ప్రజా జ్యోతి):**
వాహనాలు నడిపే డ్రైవర్లకు కంటి చూపు స్పష్టంగాఉండడం అత్యంత కీలకమని చిన్న నిర్లక్ష్యం ప్రమాదాలకు దారి తీసే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని. డ్రైవర్లకు సూచించారు. పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే , అరైవ్. ఆ లైవ్. రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా దంతలపల్లి స్థానిక పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి కళ్ళద్దాలను శనివారం ఆటో డ్రైవర్లకు తొర్రూర్ సి.ఐ టి .గణేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.స్ .ఐ పిల్లల రాజు.హెడ్ కానిస్టేబుల్ జన్నయ్య. స్టేషన్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 3న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా 7వ మహాసభను జయప్రదం చేయండి

### అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం



**కొత్తగూడ మార్చి 28 ప్రజాజ్యోతి :**
సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య మహబూబాద్ జిల్లా 7వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ శ్రీశైలం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ సామ్రాజ్యవాద పాశ్చయిత విష సంస్కృతి ని వ్యతిరేకిస్తూ ప్రజా కలలు ప్రజా సాహిత్యం వర్ధిల్లాలని కోరుతూ వినూత్న విప్లవ కళారూపాలతో ప్రజలను చైతన్యం చేస్తూ మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నక్సల్బరీ వసంత మేఘ గర్జన వీర శ్రీకాకుళ విప్లవ పోరాటాలను గానం చేసిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తెలంగాణ ఉద్యమ కాలంలో క్రియాశీలకంగా పాల్గొని రాష్ట్రం సిద్ధించే వరకు ఆటపాటలతో ప్రజల్ని ఆలరించి ఉద్యమాలు చేసిన అరుణోదయ సాంస్కృతి సమాఖ్య ఏప్రిల్ 3న కొత్తగూడ మండలంలోని స్థానిక సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కామ్రేడ్ కృష్ణ స్మారక భవనంలో మహబూబాబాద్ జిల్లా7వ మహాసభను నిర్వహించుకుంటుంది.

కావున కళాకారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

యొక్క కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పార్టీ కొత్తగూడ మండల కార్యదర్శి బూర్కా బుచ్చి రాములు, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు తొలెం నిర్మల, రమ, లక్ష్మి, స్వప్న, రమ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.